# ఇవండీ
# మనవాళ్ల ఆటలు!


వి. రఘునాథన్

ఎన్.ఆర్. నారాయణమూర్తి ముందుమాటతో

తెలుగు సేత

ఎన్.ఎస్. మూర్తి

ఎస్.వి.ఎమ్. శాస్త్రి


ఎమెస్కో

# విషయసూచిక


| | |
|---|---|
| ముందు మాట | 9 |
| ప్రస్తావన | 12 |
| ఉపోద్ఘాతం | 16 |
| మొదటి అధ్యాయం: మనం ఇప్పుడున్న స్థితిలో ఎందుకున్నాం? | 21 |
| రెండవ అధ్యాయం: తెలివితేటలు–హేతువాదం | 35 |
| మూడవ అధ్యాయం: సాధారణ ఖైదీ సందిగ్ధం–మర్యాదస్తుని వ్యూహం | 43 |
| నాల్గవ అధ్యాయం: పునరావృత్తమయ్యే ఖైదీ సందిగ్ధం | 57 |
| ఐదవ అధ్యాయం: పోటీ సహకారానికి దారి తీయకలదా? | 72 |
| ఆరవ అధ్యాయం: మనం, ఆత్మనిగ్రహం, న్యాయపాలన | 79 |
| ఏడవ అధ్యాయం: ప్రపంచంలో కెల్లా మనం గొప్ప తేర తిండిగాళ్లమా? | 105 |
| ఎనిమిదవ అధ్యాయం: అరాజకవ్యవస్థ | 113 |
| తొమ్మిదవ అధ్యాయం: వీరప్పన్ సందిగ్ధం–చిక్కు ముడి విప్పటం | 128 |
| పదవ అధ్యాయం: క్రీడాసిద్ధాంతం–భగవద్గీత | 134 |
| భరతవాక్యం | 141 |
| అనుబంధం – 1 | 148 |
| అనుబంధం – 2 | 150 |
| అధ్యాయాంత వివరణలు | 155 |

# ఉపోద్ఘాతం

**ప**రమకిరాతకుడుగా పేరు మోసిన అడవి దొంగ వీరప్పన్, తమిళనాడు ప్రత్యేకసాయుధదళం చేతిలో ధర్మపురి తాలూకాలోని హొగినేకల్ అడవి ప్రాంతంలో కాల్చివేయబడ్డాడు.

18 అక్టోబరు, 2004, ట్రిబ్యూన్

## వీరప్పన్ సందిగ్ధం

మన దేశంలో అన్ని రకాల ముసుగులలోనూ, అన్ని కాలాలలోనూ, అన్ని చోట్లా దొంగల నాయకులున్నారు కాని, మన దేశప్రమాణాల బట్టి చూసినా కూడా వీరప్పన్ పెద్ద రాబిన్ (రాబింగ్) హుడ్ కిందే లెఖ్ఖ. ఒక రాష్ట్రప్రభుత్వం అతన్ని పట్టుకోవడానికి ప్రకటించిన అతి పెద్ద (50 కోట్లు) బహుమతి మొత్తాన్ని బట్టి చూస్తే అతగాడిని బహుశా లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లోకి ఎక్కించి ఉండొచ్చు. మనలో చాలామందికి అది చాలా పెద్ద మొత్తం. అంచేత 20 నవంబరు 2004 టైమ్స్ ఆఫ్ ఇండియా పత్రికలో వచ్చిన వార్త నన్ను ఆశ్చర్యపరచలేదు. అందులో వంటవాళ్లూ, చాకళ్లూ, ఊడ్చేవాళ్లూ, సాయుధదళంలో పని చేస్తున్నవాళ్లూ, చామరాజ నగర్ జిల్లా పోలీసు సిబ్బందీ, మైసూరు జిల్లా పోలీసులూ, ఒకానొకప్పుడు ఎస్.టి.ఎఫ్.లో చిన్నా చితకా పదవుల్లో పని చేసినవాళ్లూ, ఒకప్పుడు వీరప్పన్ సామ్రాజ్యంగా పిలవబడ్డ సరిహద్దు జిల్లాల్లోని పోలీసులూ, వారి వారి పెంపుడు పిల్లులూ, కుక్కలూ, రామచిలకలూ కూడా ఆ బహుమతికి తామే హక్కుదార్లమని ప్రకటించుకున్నాయని ఉంది.

నేనీ ఉపోద్ఘాతం రాసే నాటికి ఈ బహుమతి కోరుకున్న వారి సంఖ్య 850కి చేరుకుని, ఇంకా పెరుగుతూనే ఉంది. ఎందుకు పెరగదు, అంత మొత్తం అప్పనంగా అందుబాటులో వుంటే?

అయితే ఈ వార్త మిమ్మల్నో ప్రశ్న వెయ్యడానికి నన్ను ప్రేరేపించింది. ల్యూరింగ్ లాటరీ అనే విషయంలో డగ్లస్ హాఫ్‌స్టాటర్ వుపయోగించిన విధానాన్ననుసరిస్తున్నాను.

ఈ మొత్తం తమకు చెందాలంటే, తమకు చెందాలని తొక్కిసలాడు కుంటున్న ఈ జనాభాలో ఎవరికి ఇవ్వాలో కర్ణాటక ముఖ్యమంత్రికి పాలు పోవడం లేదనుకుందాం. తొందరగా ఏదో ఒక నిర్ణయం తీసుకోకపోతే, వీరప్పన్ మరణానికి దారి తీసిన సంఘటనలలో తమ పాత్ర ఉందంటూ దేశజనాభాలో సగానికి సగం తమ హక్కును ప్రకటించు కుంటారేమోనని ఆయన భయపడుతున్నాడనుకుందాం. ముఖ్యమంత్రికి ఇంకో సమస్య కూడా వచ్చింది. ఒకానొక వీరావేశస్థితిలో తమిళనాడు ముఖ్యమంత్రితో దీటుగా తనుకూడా 50 కోట్లు బహుమతయితే ప్రకటించాడు గాని, రాష్ట్రఖజానాలో అంత మొత్తం డబ్బుందో లేదో అనుమానమే. ఇవన్నీ మనసులో పెట్టుకుని, తెలివైన అదనపు ముఖ్యకార్యదర్శి సలహాతో ఈ బహుమతిని ఇవ్వడానికి ఒక ప్రత్యేక పథకాన్ని తయారుచేశాడు. దాని ప్రకారం మొత్తమంతా ఒక్క వ్యక్తికే ఇవ్వాలని నిర్ణయించాడు.

గృహమంత్రిత్వశాఖ, ఈ బహుమతి కోసం అర్హత ప్రకటించుకున్న వాళ్ల లోంచి ఒక 20 మందిని ఎంపిక చేసింది. ప్రభుత్వాధికారులు పెట్రోలు పంపులూ, వంట గ్యాసు ఏజెన్సీలూ, ఖరీదైన ఇళ్లస్థలాలూ సాధారణంగా ఎంత పారదర్శకతతో కేటాయిస్తారో, అంతే పారదర్శకతతో ఈ 20 మందిని ఎంపిక చేసింది. ఈ ఇరవై మందిలో ప్రతివ్యక్తీ చాలా తెలివైనవాడే, లేకుంటే, వీరప్పన్ మీద నిఘా వేసి బ్రతికి బట్టకట్టి వుండడు కదా! వీరిలో ప్రతి ఒక్కరికీ ముఖ్యమంత్రి పేషీలోని సెక్షన్ ఆఫీసరు ఇలా ఉత్తరం రాస్తారు:

గౌరవనీయులైన ........ గారికి

గౌరవనీయ ముఖ్యమంత్రిగారి ఆదేశాల మేరకు మీకు ఈ ఉత్తరం రాయబడింది. గౌరవనీయ ముఖ్యమంత్రిగారి నాయకత్వంలో, మునుసామి వీరప్పన్‌ని పట్టుకోవడానికి సాహసవంతులైన మన ప్రత్యేకసాయుధదళం పన్నిన వలలో మీ పాత్ర ప్రాముఖ్యం గుర్తించి

50 కోట్ల రూపాయల బహుమతి తీసుకునేందుకు అర్హులైన 20 మంది జాబితాలో మీ పేరు కూడా ఉందని సూచించడమైనది.

ఉదారహృదయులైన మన ముఖ్యమంత్రిగారు, వీరప్పన్‌ను సజీవంగా గాని, అతని శవాన్ని గాని పట్టితేవటంలో సహాయపడి నటువంటి వారికి 50 కోట్ల రూపాయల బహుమానాన్ని ప్రకటించి వున్నారు. ఆయన మాట మీద నిలబడే వ్యక్తి కావున, ఈ బహుమతికి ఒక్క వ్యక్తినే అర్హుడుగా ప్రకటించాలని అరుదైన నిర్ణయం తీసుకున్నారు.

వారి ఆదేశానుసారంగా, ఇందు మూలముగా మిమ్మల్ని అభినందిస్తున్నాను. మీకు 50 కోట్లు బహుమతి తీసుకునే ఉద్దేశం ఉంటే, ఈ దిగువ చిరునామాకు ఈ కింద పొందుపరచిన నమూనా ప్రతి ద్వారా, మీ సుముఖత 3 కాపీలు శుక్రవారం సాయంత్రం ఆఫీసు పని వేళ (అంటే సాయంత్రం 5 గంటలు) ముగిసే లోగా పంప వలసిందిగా కోరడమైనది.

మీ చిరునామా

అవును. నేను శ్రీ మునుసామి వీరప్పన్‌ని పట్టుకుని తుదముట్టించేందుకు ప్రదర్శించిన సాహసోపేతమైన పాత్రకి ప్రతిఫలం 50 కోట్ల రూపాయలు అందుకునేందుకు ఇష్టపడుతున్నాను.

ఇట్లు
విశ్వసనీయుడు

సంతకం

మీ పేరు:
తేదీ:

**ముఖ్యమైన షరతులు, నిబంధనలు:** కొన్ని ముఖ్యమైన షరతులూ, నిబంధనలూ ఈ సందర్భంలో వర్తిస్తాయని గమనించ ప్రార్థన. మీరు ఈ కింద ఉదహరింపబడిన అంశాలు జాగ్రత్తగా చదివి, వాటికి లోబడి ఉండవలసి ఉంటుంది.